సత్తా చాటుతాం

• వాలీబాల్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ • క్రీడలో మెలకువలు నేర్చుకున్న వాలీబాల్ క్రీడాకారులు



సిరిసిల్లఅర్బన్: తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మినీ స్టేడియంలో పలు జిల్లాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. అనుభవజ్ఞులైన కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. గత సంవత్సరం వాలీబాల్ అకాడమీలో ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో అండర్ 14–16, అండర్ 16–18 ఏళ్లలోపు క్రీడాకారులను ఎంపిక చేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వసతి ఏర్పాటు చేయగా మూడు నెలల నుంచి శిక్షణ తీసుకుంటున్నారు. పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ చదువుకునే విద్యార్థులు ఇక్కడే ఉంటూ ఓవైపు చదువుకుంటూ, మరోవైపు శిక్షణ పొందుతూ ఈ క్రీడల్లో ప్రత్యేక మెరికలు నేర్చుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళలో అనుభవం ఉన్న గల కోచ్‌ల సహాయంతో తర్ఫీదు పొందుతున్నారు. తమకు వచ్చిన అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుంటున్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిలా కృషి చేస్తామని తెలుపుతున్నారు. శిక్షణ తీసుకుంటున్న క్రీడాకారుల అభిప్రాయాలతో..



శిక్షణ తీసుకుంటున్నరైతులు

మా అక్కయ్యలు ఆదర్శం



నేను వాలీబాల్ క్రీడను నేర్చుకోవడానికి మా ఇద్దరు అక్కలు అదర్శం. మాది కామారెడ్డి జిల్లా నాపేరు కడావత్ భరత్. డిగ్రీ ఫస్టియర్ చదువుతున్నాను. నేను ఆరేళ్ల నుంచి వాలీబాల్ నేర్చుకుంటున్నా. గత సంవత్సం జరిగిన పోటీల్లో ఎంపికై శిక్షణ తీసుకుంటున్నా. నేను ఇంతకు మందు మూడుసార్లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాను. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రయత్నిస్తా.

– కడావత్ భరత్, శిక్షణ తీసుకుంటున్న క్రీడాకరుడు

సత్తా చాటుతా



నాపేరు సాయికుమార్. మాది మహబూబాబాద్ జిల్లా. డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న. వాలీబాల్ ఎంపిక పోటీల్లో పది రోజల క్రితం సెలెక్ట్ అయ్యాను. నేను ఇంతకు ముందు జిల్లా స్థాయిలో నిర్వహించిన వాలీబాల్, చీఫ్ మినిస్టర్ కప్ పోటీల్లో పాల్గొన్నాను. మా ఊరిలో చాలా మంది క్రీడాకారులను ఉన్నారు. నాకు ఏదైనా క్రీడల్లో రాణించాలని నా కోరిక. వాలీబాల్‌తో పాటు బ్యాడ్మింటన్ కూడా ఆడుతా.

– సాయి కుమార్, మహబూబాబాద్, క్రీడాకరుడు

అనుభవమున్న కోచ్‌లు



వాలీబాల్ క్రీడల్లో అనుభవమున్న కోచ్‌లతో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వారి మార్గదర్శకంలో వాలీబాల్ క్రీడలో దాదాపు 20 మంది వరకు శిక్షణ తీసుకుంటున్నాం. ఉదయం సాయంత్రం వేళ ప్రాక్టీస్ చేస్తున్నాం. ఇక్కడే ఉండి ఆగ్రహారం కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నా. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడి సత్తా చాటుతాను.

– అభినయ్, కరీంనగర్

చిన్నప్పటి నుంచి క్రీడలంటే ఇష్టం



నాపేరు ఆకాష్ మాది రంగారెడ్డి జిల్లా. క్రీడలు అంటే చిన్నప్పటి నుంచి ఇష్టం. వాలీబాల్ నేర్చుకోవాలని ఆసక్తి కలగడంతో రెండేళ్లుగా వాలీబాల్ క్రీడలో శిక్షణ తీసుకుంటున్నాను. పది రోజలు క్రితం జరిగిన ఎంపిక పోటీల్లో సెలెక్ట్ అయ్యాను. ఓవైపు వాలీబాల్ క్రీడలో శిక్షణ తీసుకుంటూ ఇక్కడే ఉంచి ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నా. కోచ్‌ల సహా యంతో వాలీబాల్ క్రీడల్లో రాణించి ప్రతిభ కనబరుస్తాను.

– ఆకాష్, రంగారెడ్డి జిల్లా, శిక్షణ క్రీడాకారుడు

ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నాం



ఉదయం, సాయంత్రం వాలీబాల్ క్రీడలో శిక్షణను అందిస్తున్నాం. ఉదయం గ్రౌండ్ రన్నింగ్, వెయిట్ రన్నింగ్, వ్యాయామం, బాల్ త్రో, స్ట్రెచ్చింగ్ వంటి వాటిలో క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాం. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేందుకు కృషి చేస్తున్నాం.

– సంపత్ కోచ్, సిరిసిల్ల

క్రీడా నైపుణ్యం పెంచేందుకు



ఔత్సాహిక వాలీబాల్ క్రీడాకారుల్లో నైపుణ్యం పెంచేందుకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. దాదాపు 20 మంది వరకు శిక్షణలో ఉన్నారు. ఇక్కడే ఉండి చదువుకునేందుకు వసతితోపాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం. పూర్తిస్థాయి శిక్షణ అనంతరం జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచేలా క్రీడాకారులను తీర్చిదిద్దుతాం.

– అజ్మీరా రాందాస్, డివైఎస్‌వో, సిరిసిల్ల

క్లుప్తంగా

వృద్ధులకు సన్మానం



సన్మానిస్తున్న ఆర్డీవో మధుసూదన్

వేములవాడఅర్బన్: వేములవాడ తహసీల్దార్ కార్యాలయంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వేములవాడ ఆర్డీవో మధుసూదన్ వృద్ధులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషికి వృద్ధాప్యం రాక తప్పదన్నారు. ఇదంతా సృష్టి ధర్మమని, పుట్టుక, పసితనం, యవ్వనం, పెళ్లి, పిల్లలు, వృద్ధాప్యం మరణం ఇదే జీవిత చక్రమన్నారు. పిల్లల బాగు కోసం వారు కొవ్వొత్తిలా కరిగిపోయారని మరచిన కొందరూ వృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. మనకు జీవితాన్నిచ్చిన తల్లిదండ్రులకు జీవితకాలం అండగా నిలువలన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి ప్రభుత్వ వృద్ధాశ్రమంలో ఆదివారం ఎల్లర్స్ క్లబ్ సిరిసిల్ల ప్రెసిడెంట్ ఝాన్సీ శుక్లా ఆధ్వర్యంలో వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం, శాంతి ప్రకాష్ శుక్లా, సీడీపీవో అరవింద, సుచరిత, రోజా, స్వర్ణలత పాల్గొన్నారు.

మధ్యాహ్న కార్మికుల నిరసన



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

కోనరావుపేట: మండల కేంద్రంలో తమ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి నాల్గో రోజుకు చేరుకుంది. కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న కార్మికులకు కనీసం రూ.15 వేల వేతనాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో గురజాల శ్రీధర్, కార్మికులు కస్తూరి నర్సవ్వ, గొట్టె బాలమణి, లింగంపెల్లి సత్తవ్వ, గడప సంధ్య పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో ఎన్ఎస్ఎస్ క్యాంపు



జిల్లెల్లలో విద్యార్థుల బృందం

తంగళ్లపల్లి: బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం జిల్లెల్ల గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో శ్రమదానం నిర్వహించి సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు ఏక్ తారీఖ్ ఏక్ గంట ద్వారా ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రమదానం చేసినట్లు తెలిపారు. పల్లె దవాఖాన, నూతన గ్రామపంచాయతీ వద్ద శుభ్రం చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు డాక్టర్ టి.అరుణ్‌బాబు, కె.భవ్యశ్రీ, విద్యార్థులు, జిల్లెల్ల సర్పంచ్ మాట్ల మధు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా



వేములవాడఅర్బన్: రోడ్లను శుభ్రం చేస్తున్న గ్రామస్తులు



వేములవాడ: రాజన్న ఆలయం వద్ద..



తంగళ్లపల్లి: అనంతారంలో..



ఎల్లారెడ్డిపేటలో..



వేములవాడరూరల్: చెక్కపల్లిలో..



ముస్తాబాద్: రామలక్ష్మణపల్లెలో..

స్వచ్ఛ భారత్ అభియాన్ పిలుపు మేరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం, గాంధీ జయంతి సందర్భంగా 'ఏక్ తారిక్.. ఏక్ గంట ఏక్ సాత్' కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించారు. ప్రధాన కార్యాలయలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాల్లో చెత్తాచెదారం తొలిగించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళ సంఘలు, ప్రజలు శ్రమదానంతో పాటు పారిశుధ్య పనులు చేశారు. రోడ్లపై ఉన్న చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. వేములవాడ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023 'స్వచ్ఛతహి సేవా 'ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0లో భాగంగా ఆదివారం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, మునిసిపల్ కమిషనర్ అన్వేశ్, మున్సిపల్ మేనేజర్ సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు, 10వ వార్డు చిన్నబోనాలలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బోల్గం నాగరాజ్, ఎంపీపీ పడిగెల మానస, శరత్‌రావు, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గొట్టె రామచంద్రం, జెడ్పీటీసీ నర్సయ్య, సెస్ డైరెక్టర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

– వేములవాడ/సిరిసిల్లఅర్బన్/తంగళ్లపల్లి/ముస్తాబాద్/వేములవాడఅర్బన్/వేములవాడరూరల్/కోనరావుపేట/ముస్తాబాద్/వీర్నపల్లి/చందుర్తి/ఎల్లారెడ్డిపేట

సమాచారం

3న చందుర్తిలో ఠాణా దివస్

చందుర్తి: చందుర్తి పోలీసుస్టేషన్ ఆవరణలో ఈ నెల 3న ఠాణా దివస్‌ను ఉదయం 10.30 నిమిషాలకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎస్సై సిరిసిల్ల ఆశోక్ తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు ఏవైనా సమస్యలుంటే నేరుగా వచ్చి ఫిర్యాదు చేసుకోవాలని కోరారు.

నియామకం

డీసీసీ ఉపాధ్యక్షుడిగా వంగ మల్లేశం



సిరిసిల్లఅర్బన్: డీసీసీ ఉపాధ్యక్షుడుగా రగుడు గ్రామానికి చెందిన వంగ మల్లేశంగౌడ్‌ను ఆదివారం నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్‌కు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడిగా మల్లేశం

వీర్నపల్లి: వీర్నపల్లి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా లక్కాకుల మల్లేశం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా పుల్కం మోహన్, కార్యవర్గసభ్యులుగా కముటం మల్లేశం, ఆకుల సత్యం, దాది నర్సయ్య, కముటం శ్రీనివాస్. పెంట దేవరాజు, పెంట మల్లేశం, వెంకటయ్య, రాములు, రమేశ్ ఎన్నికయ్యారు.

స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడిగా రమేశ్

ఎల్లారెడ్డిపేట: మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా సిరిగాధ రమేశ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని స్వర్ణకార సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా సంతోష్, రవి, శంకర్, లింగమూర్తి, ప్రభాకర్, ప్రధాన కార్యదర్శులుగా గోపాలచారి, శేఖర్ కోశాధికారులుగా శ్రీనివాస్, కిషన్, ముఖ్య సలహాదారులుగా సత్యనారాయణ, అశోక్, ప్రచార కార్యదర్శిగా దేవరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అభివృద్ధి పనులకు నిధులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం చింతాల్‌ఠాణా గ్రామంలో గతంలో ఎమ్మెల్యే నిధులతో ప్రారంభించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తికాకపోవడంతో ఆదివారం మండల ప్రజాపరిషత్ నిధులతో మిగిలిన పనులను ఎంపీపీ బూర వజ్రమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, వైస్‌ఎంపీపీ రవిచందర్‌రావు, నాయకులు బూర బాబు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

సిరిసిల్లఅర్బన్: మిలాద్ ఉన్ నబీ సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో ఆదివారం పండ్లు, బ్రెడ్‌ప్యాకెట్లు పంపిణీ చేశారు. సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ చొప్పదండి ప్రకాశ్, మైనార్టీ అధ్యక్షుడు ఆహ్మద్‌ఖాన్, రియాజ్, అబ్దుల్ రఫీక్, పర్వేజ్, మీర్జా మతిన్, మహమ్మద్ రఫీ, సమీ, యూనూస్ పాల్గొన్నారు.

అన్నదానం

వేములవాడ: పేదలకు పట్టెడన్నాన్ని గత 885 రోజులుగా మై వేములవాడ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం 200 మందికి అన్నదానం చేసినట్లు ట్రస్టు ప్రతినిధులు నాగుల చంద్రశేఖర్, ప్రతాప నటరాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, కొప్పుల హన్మండ్లు, తమ్మల సంతోష్, సందీప్ తెలిపారు.

గడపగడపకూ ఆరు పథకాలు

వేములవాడరూరల్: వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆది శ్రీనివాస్ తన ప్రచారాన్ని రోజురోజుకు ముమ్మరం చేశారు. ఇటీవల కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలపై వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసారి ఆది శ్రీనివాస్‌ను గెలిపించాలని మహిళా సంఘాలు, కుల సంఘాలను కోరారు. ఎదురుగట్ల సర్పంచ్ కరుణాకర్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్ది, మొర్రాపూర్ తండాల్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



ఎల్లారెడ్డిపేట: ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

సిరిసిల్లకల్చరల్: మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మజీద్ కమిటీ సారథ్యంలో ఆదివారం ఉదయం బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పాదచారులు, వాహనదారులకు స్వీట్లు పంపిణీ చేపట్టారు. సాయంత్రం అంబేడ్కర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ప్రవచన వేదిక నుంచి మఖ్దుమ్ మొయినోద్దీన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ఆదర్శవంతమైన జీవన శైలిని వివరించారు. దైవాన్ని చేరేందుకు ప్రతి ముస్లిం ప్రవక్త సందేశాలను విధిగా పాటించాలని సూచించారు. సాటి మనుషులపై కరుణ, దయ, ప్రేమానురాగాలను చూపుతునే స్వర్గ ద్వారాల కోసం అల్లాహ్ కటాక్షం కోసం ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. వేడుకల్లో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి సలీం, మాజీ అధ్యక్షుడు ఎస్‌కే యుసుఫ్, ముస్తాఫా, యూత్ వింగ్ అధ్యక్షుడు ఎండీ అంజద్, ఇతర ప్రతినిధులు ఎండీ రఫీ, డాక్టర్ రియాజ్, ఎస్‌కే మహమూద్, హెహసీన్ షాదబ్ యూసుఫ్, పాషాఖాన్, జావీద్‌చాంద్ పాషా, మదార్‌భాయ్, బాషుమియా, యూసుఫ్, బబ్లూ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీని ఎస్సై రమాకాంత్ ప్రారంభించారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైనార్టీ నాయకులు ఇర్ఫాన్ హుస్సేన్, నయాబ్ సదర్ ఖాలీద్, ముస్సెప్, అశ్వక్, మున్నా, వాజీద్, రహీం, జహుర్ పాల్గొన్నారు.

అపూర్వ కలయిక



కోనరావుపేట: మండలం సుద్దాల ఉన్నత పాఠశాలలో 1995 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆది సమావేశమయ్యారు. సుమారు 28 ఏళ్ల సుదీర్ఘకాలం తర్వాత కలుసుకున్నారు. ఆనాడు చదువు నేర్పిన గురువులను సన్మానించుకుని, అందరు కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

ముగిసిన వినాయక నిమజ్జనం

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లిలో వినాయక నిమజ్జనం ఆదివారం ముగిసింది. గ్రామానికి చెందిన చైతన్య అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకువెళ్లి గంగమ్మ ఒడికి చేర్చారు.

అలరించి యూత్ ఫెస్టివల్



సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రం సిరిసిల్లలోని వికాస్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన యూత్ ఫెస్టివల్ అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ హాజరై మాట్లాడారు. సెల్‌ఫోన్లను ఎంటర్‌టైన్‌మెంట్‌కు కాకుండా విజ్ఞానాన్ని పెంచుకోవడానికి వినియోగించుకోవాలని సూచించారు. ఒక లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టీఎస్‌పీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పాల్గొన్నారు.

'రాజిరెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం'

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. రాజిరెడ్డి కుటుంబ సభ్యులను ఆదివారం ఆయన పరామర్శించారు. రాజిరెడ్డి మృతి ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి ఆదుకుంటామన్నారు.

మహిళల సంక్షేమానికి గృహలక్ష్మి పథకం

• కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి



గుండారంలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టబోతోందని, గృహలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 చొప్పున ఇవ్వడం జరుగుతుందని ఆ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాచర్లగుండారంలో ఆదివారం పలువురు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై వంట గ్యాస్ భారం తగ్గించేందుకు రూ.500కే సిలిండర్ ఇస్తామన్నారు. ప్రస్తుతం మహిళలు తీసుకుంటున్న పింఛన్లు రూ.4 వేలకు పెంచడం జరుగుతుందన్నారు. మహిళల పేరుతో రూ.5 లక్షలతో గృహ నిర్మాణం చేసుకోవచ్చని, ఎస్సీ, ఎస్టీ మహిళలకు అదనంగా రూ.లక్ష ఇస్తామన్నారు. ముఖ్యంగా బస్సు ప్రయాణంలో మహిళలను ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందన్నారు. మహిళ బిల్లును 2023–24 ఎన్నికలకు వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు సుడిది రాజేందర్, అనవేని రవి, ఎండీ రఫీక్, రాజునాయక్, మల్లారెడ్డి, శ్రీనివాస్, గంగయ్య, బాబు, రాజు, దేవయ్య, హిమాం, మల్లయ్య, నారాయణ పాల్గొన్నారు.

9వ వార్డులో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి 9వ వార్డులోని పెద్దూరు, సర్దాపూర్, జెగ్గారావుపల్లే, వడ్డెర కాలనీలో కాంగ్రెస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, మహిళా అధ్యక్షురాలు కామని వనిత, గంభీరావుపేట ప్రశాంత్, మల్లేశం, యాదయ్య, బాలకిష్టయ్య, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంటకు చెందిన సుంచు బాల ఎల్లం అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, గజ్జెల రాజు తదితరులు పాల్గొన్నారు.